**తెలంగాణ ప్రభుత్వం**

**<u>వరంగల్ అర్బన్ జిల్లా</u>**

**<u>వికలాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాల ప్రకటన</u>**

**<u>లేఖ సంఖ్య.ఎ1/1457/2017, తేది.21 .10.2017</u>**

శారీరక అంగ వైకల్యం, అంధులు మరియు మూగ చెవిటి వారి కోసం కేటాయించబడిన వివిద శాఖలలోని బ్యాక్ లాగ్ ఖాళీల నియమకానికి ఈ క్రింది తెలిపిన వివిద కెటగిరిలకు రిజర్వు చేయబడిన పోస్టులకై **ఉమ్మడి వరంగల్ జిల్లాకు** చెందిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడమైనది. ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 15 రోజులలోగా వికలాంగుల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. తేది.01.07.2017 నాటికి అభ్యర్థి కనీస వయసు 18 సంవత్సరములు నిండి ఉండాలి. అలాగే గరిష్ట వయసు 54 సంవత్సరములు దాటి ఉండరాదు.

2. వైకల్య ధృవీకరణ పత్రము జిల్లా మెడికల్ బోర్డు వారిచే జారీచేయబడి ఉండవలెను.

3. ఒకే అభ్యర్థి ఒకటికన్న ఎక్కువ పోస్టులకు దరఖాస్తు చేయదలచినచో ప్రతి పోస్టునకు విడివిడిగా దరఖాస్తు చేయవలెయును.

4. అభ్యర్థి బయోడేటాతో పాటు తప్పనిసరిగా వైకల్య ధృవీకరణ పత్రము, విద్యార్హత ధృవీకరణ పత్రాలు మరియు స్థిరనివాస ధృవీకరణ పత్రము, అంధులు మరియు బధిరులు ( G.O Ms No 104 GAD(SPF-A) Dept., తేది: 24.03.2000 నిబంధనల ప్రకారం) మాత్రమే ఒకవేళ తమ సొంత జిల్లాలో చదవనిచో వారి తల్లిదండ్రుల స్థిరనివాస ధృవీకరణ పత్రము తప్పనిసరిగా జతచేయవలెయును. ఎంప్లాయిమెంట్ కార్డును (ప్రతి జిరాక్స్ ప్రతులపై గెజిటెడ్ అధికారిచే అటెస్ట్ చేయించి) దరఖాస్తుతో పాటు జతపరచవలెను.

5. అసంపూర్తి దరఖాస్తులు తిరస్కరించబడును. అట్టి దరఖాస్తులపై ఎటువంటి ఉత్తర ప్రత్త్యుత్తరాలు జరపబడవు.

6. G.O.Ms.No.31, WCDW(DW) Dept., తేది.01.12.2009 ప్రకారం ఏర్పాటుచేయబడిన జిల్లా మెడికల్ బోర్డు సదరం ద్వారా జారీచేయబడిన కనీసం 40% వైకల్యంతో ధృవీకరణ పత్రము దరఖాస్తుతో పాటు జతపరచాలి. బధిరులకు పై ఉత్తర్వుల మేరకు ఉద్యోగ రిజర్వేషన్ కు సూచించిన కనీస అంగవైకల్య అర్హత 75% కలిగి ఉండాలి. అభ్యర్థులకు మెరిట్ సమానంగా వచ్చినచో అధిక అంగవైకల్య శాతం గల అభ్యర్థులకు ఎంపికలో ప్రాధాన్యత కల్పించబడును.

7. అభ్యర్థులు 4 నుండి 10 వ తరగతి వరకు (స్టడీ) బోనఫైడ్స్ సర్టిఫికేట్ జతచేయాలి మరియు సంబందిత తహసిల్దార్ చే పొందిన నివాస ధృవీకరణ పత్రము జతచేయాలి. ఇట్టి ఉద్యోగాలకు వరంగల్ (పూర్వపు జిల్లాకు) చెందిన స్థానిక అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకొనుటకు అర్హులు.

8. పూర్తి చేసిన దరఖాస్తు ఫారంతో అవసరమగు ధృవపత్రాలు మరియు ఒక పాస్ పోర్టు సైజు ఫోటో అతికించి జిల్లా కలెక్టర్, వరంగల్ అర్బన్ కార్యాలయం పేరు మీద (కవర్ పై వికలాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగం కొరకు) రిజిస్టర్ పోస్టు ద్వారా పంపవలెయును లేదా వ్యక్తిగతంగా గాని కలెక్టర్ కార్యాలయం ఆవరణ నందు గల (DRO) కార్యాలయములో ఏర్పాటుచేయబడిన బాక్స్ లో (కార్యాలయపు పని వేళలలో) వేయగలరు. ప్రకటన వెలువడిన తేది నుండి (15) రోజులలోపల మాత్రమే దరఖాస్తులు స్వీకరించబడును. గడువు ముగిసిన తదుపరి సమర్పించబడే ఎలాంటి దరఖాస్తులు, ధృవపత్రములు స్వీకరించబడవు మరియు ఎలాంటి పత్రములు జతపరచడానికి అనుమతించబడవు.

9. అభ్యర్థి చిరునామాలో మార్పు ఉన్నగాని లేదా తపాల శాఖ వారి ఆలస్యమునకుగాని శాఖాపరంగా ఎటువంటి భాద్యత వహించబడదు.

10. ఏ కారణము తెలపకుండానే పై తెలిపిన పోస్టుల భర్తీ ప్రక్రియను నిలిపుదల చేయుటకు లేదా రద్దుచేయుటకు సర్వ అధికారములు జిల్లా కలెక్టర్ గారికి కలవు.

11. పై తెలిపిన పోస్టుల సందర్భానుసారంగా లభ్యతనుబట్టి పెరగవచ్చును లేదా తగ్గవచ్చును.

12. ప్రత్యేక పాఠశాలలో చదివిన అంధులు, బధిరులు లోకల్ అభ్యర్థిత్వ విషయంలో ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య.104, జి.ఎ.డి. శాఖ తేది.24.03.2000 ప్రకారం మినహాయింపు వర్తించును. పై నిబంధనల క్రింద లోకల్ అభ్యర్థిత్వం క్లెమ్ చేసే అంధులు, బధిరులు 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు గల స్టడీ సర్టిఫికేట్ లు మరియు వారియొక్క తల్లిదండ్రుల నివాస ధృవపత్రాలు జతపరచవలెను, లేనిచో వారిని నాన్ లోకల్ అభ్యర్థిగా పరిగణించబడుదురు.

13. ఇదివరకు ప్రభుత్వ ఉద్యోగులైన అభ్యర్థులు ఈ ప్రకటనను అనుసరించి దరఖాస్తు చేసుకొనదలచినచో వారి, పై అధికారి యొక్క అనుమతి పత్రంతో మాత్రమే దరఖాస్తు చేసుకొనవలెను, లేని యెడల దరఖాస్తు తిరస్కరించబడును.

14. ప్రకటనలో పేర్కొనిన ఉద్యోగములకు సూచించిన విద్యార్హతలకు సంబందించిన ఉత్తీర్ణత మార్కుల జాబితాను (మెమో)తప్పక జతపరచవలెను.

**డి.యస్.సి. (గ్రూప్ – IV) ఉద్యోగ ఖాళీల వివరాలు:**

| క్రమ సంఖ్య | ఉద్యోగం పేరు | ఖాళీల సంఖ్య | కేటగిరి | | | అర్హతలు |
|---|---|---|---|---|---|---|
| | | | అంధులు | బధిరులు | శారీరక వికలాంగులు | |
| 1 | జూనియర్ అసిస్టెంట్ | 8 | 3 (స్త్రీ) | 3 (జ) | 2 (జ) | ఏదేని గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ ఉత్తీర్ణత మరియు ఆఫీస్ ఆటోమెషన్ (యం.యస్. అఫీస్) నందు ప్రావీణ్యతతో పాటు కంప్యూటర్ అనుబంద సాఫ్ట్ వేర్ పరిజ్ఞానం కలిగి ఉండాలి. |
| 2 | టైపిస్టు | 3 | 3 (స్త్రీ) | - | - | ఏదేని గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ ఉత్తీర్ణత మరియు టెక్నికల్ బోర్డు నుండి తెలుగు/ఇంగ్లీష్ టైప్ రైటింగ్ హైయ్యర్ లో ఉత్తీర్ణత మరియు ఆఫీస్ ఆటోమెషన్ (యం.యస్. అఫీస్) నందు ప్రావీణ్యతతో పాటు కంప్యూటర్ అనుబంద సాఫ్ట్ వేర్ పరిజ్ఞానం కలిగి ఉండాలి. |
| 3 | యల్.డి.స్టెనో | 1 | 1 (స్త్రీ) | - | - | ఏదేని గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ ఉత్తీర్ణత మరియు టెక్నికల్ బోర్డు నుండి ఇంగ్లీష్/ తెలుగు షార్ట్ హాండ్ హయ్యర్ గ్రేడ్ మరియు ఇంగ్లీష్/ తెలుగు టైప్ రైటింగ్ హైయ్యర్ లో ఉత్తీర్ణత మరియు ఆఫీస్ ఆటోమెషన్ (యం.యస్. అఫీస్) నందు ప్రావీణ్యతతో పాటు కంప్యూటర్ అనుబంద సాఫ్ట్ వేర్ పరిజ్ఞానం కలిగి ఉండాలి. |
| 4 | జూనియర్ ఆడిటర్ | 1 | - | 1 (జ) | - | ఏదేని గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ ఉత్తీర్ణత మరియు ఆఫీస్ ఆటోమెషన్ (యం.యస్. అఫీస్) నందు ప్రావీణ్యతతో పాటు కంప్యూటర్ అనుబంద సాఫ్ట్ వేర్ పరిజ్ఞానం కలిగి ఉండాలి. |
| 5 | లైబ్రేరియన్ గ్రేడ్-3 | 2 | 1 (స్త్రీ) | 1 (జ) | - | ఏదేని గుర్తింపు పొందిన కళాశాల నందు ఇంటర్ ఉత్తీర్ణత మరియు లైబ్రేరియన్ సైన్స్ సర్టిఫికేట్ కోర్సు (సి.యల్.ఐ.సి.) ఉత్తీర్ణత కలిగి ఉండాలి. |
| | **మొత్తం** | **15** | **8** | **5** | **2** | |

**గమనిక**: టైప్ రైటింగ్ తెలుగు మరియు ఇంగ్లీష్ హయ్యర్ అభ్యర్థులు లభ్యంకాని పక్షంలో, టైప్ రైటింగ్ లోయర్ వారు పరిశీలింపబడుతారు.

**గ్రూప్ – IV రిక్రూట్ మెంట్ విదానము:** G.O.Ms.No.133, 135 GA(SER-B) Dept., తేది.12.05.2014 ప్రకారము డిగ్రీలోని మార్కుల మెరిట్ ప్రకారము మరియు సర్వీస్ కమీషన్/డి.యస్.సి. చే నిర్వహించబడు ఆఫీస్ ఆటోమేషన్ మరియు కంప్యూటర్ పరిజ్ఞానము పై పరీక్ష నిర్వహించబడును. ఇట్టి పరీక్షనందు అర్హత సాధించిన వారిని డిగ్రీ మెరిట్ ప్రకారం జూనియర్ అసిస్టెంట్/టైపిస్ట్/జూనియర్ స్టెనో నియమకాలు జరుగుతాయి. G.O.Ms.No.74,GA(SER-A) Dept.,తేది.14.02.2007 ప్రకారం వివిద వైకల్యాలతో వికలాంగులైనవారికోసం గ్రూప్ – IV సర్వీసులలో బ్యాక్ లాగ్ ఖాళీలను భర్తీ చేయడానికి డి.యస్.సి. చే అనుసరించబడే రిక్రూట్ మెంట్ ప్రక్రియ విదానంలో వ్రాత పరీక్షలు మరియు మౌకిక ఇంటర్వ్యూలు రద్దుచేయబడినాయి.

**(2) ఓ.డి.యస్.సి. (గ్రూప్ – IV) నాల్గవ తరగతి ఉద్యోగ ఖాళీల వివరాలు:**

| క్రమ సంఖ్య | ఉద్యోగం పేరు | ఖాళీల సంఖ్య | కేటగిరి | | | అర్హతలు |
|---|---|---|---|---|---|---|
| | | | అంధులు | బధిరులు | శారీరక వికలాంగులు | |
| 1 | ఆఫీస్ సబార్డినేట్ | 19 | 6 (స్త్రీ)<br>4 (జ) | 4 (జ)<br>3 (స్త్రీ) | 2 (జ) | ఏదేని గుర్తింపు పొందిన పాఠశాల నందు 7 వ తరగతి ఉత్తీర్ణత |
| 2 | డార్క్ రూమ్ అటెండెంట్ | 1 | 1 (స్త్రీ) | - | - | యస్.యస్.సి., మరియు ఏదేని గుర్తింపు పొందిన ఇనిస్ట్యూట్ నుండి డార్క్ రూమ్ అటెండెంట్ ట్రేయినింగ్ ఉత్తీర్ణత సర్టిఫికేట్ |
| 3 | ల్యాబ్ అటెండెంట్ | 1 | 1 (స్త్రీ) | - | - | యస్.యస్.సి.,/ యస్.యస్.ఎల్.సి. మరియు ఏదేని గుర్తింపు పొందిన ఇనిస్ట్యూట్ నుండి ల్యాబ్ అటెండెంట్ ట్రేయినింగ్ ఉత్తీర్ణత సర్టిఫికేట్ |
| 4 | వాచ్ మెన్ | 3 | 3 (స్త్రీ) | - | - | ఏదేని గుర్తింపు పొందిన పాఠశాల నందు 5 వ తరగతి ఉత్తీర్ణత |
| 5 | చౌకిదర్ | 1 | 1 (స్త్రీ) | - | - | ఏదేని గుర్తింపు పొందిన పాఠశాల నందు 5 వ తరగతి ఉత్తీర్ణత |
| 6 | కుక్ | 1 | - | - | 1 (జ) | తెలుగు లేదా ఉర్దూ లేదా ఇంగ్లీష్ చదువుట మరియు వ్రాయుట |
| 7 | స్వీపర్ | 1 | - | 1 (జ) | - | తెలుగు లేదా ఉర్దూ లేదా ఇంగ్లీష్ చదువుట మరియు వ్రాయుట |
| 8 | షరాఫ్ | 1 | 1 (స్త్రీ) | - | - | యస్.యస్.సి. లేక తత్సమానమైన ఉత్తీర్ణత |
| 9 | కంపోండర్ (యునాని) | 1 | 1 (జ) | - | - | ఇంటర్ (సైన్స్ గ్రూప్) నందు ఉత్తీర్ణత |
| 10 | యం.పి.హెచ్.ఎ.(ఎమ్) | 1 | 1 (జ) | - | - | యస్.యస్.సి. లేక తత్సమానమైన ఉత్తీర్ణత మరియు యస్.ఐ.టి.సి. ట్రేయినింగ్ ఉత్తీర్ణత సర్టిఫికేట్ |
| 11 | దాయా | 1 | 1 (జ) | - | - | యస్.యస్.సి. మరియు దాయా ట్రేయినింగ్ ఉత్తీర్ణత సర్టిఫికేట్ |
| | **మొత్తం** | **31** | **20** | **8** | **3** | |

**సూచన**: 1. పైన తెలిపిన గ్రూప్-IV మరియు గ్రూప్-IV కాని ఉద్యోగాలలో స్త్రీ అభ్యర్థులకు కేటాయించబడిన ఉద్యోగాలకు తగిన అర్హతలతో స్త్రీ అభ్యర్థులు లభ్యం కానిచో అదే కేటగిరి చెందిన అర్హత గల పురుష అభ్యర్థులు ఎంపిక చేయబడుదురు.

2. యం.పి.హెచ్.ఎ(M) పోస్ట్ కు గాను అంధుల అభ్యర్థులు లభ్యం కానీ పక్షములో అర్హత గల బధిరుల దరఖాస్తులను పరిశీలించబడును (G.O Ms No.6, WCD & SC Dept., తేది: 12.04.2016 అనుసరించి)

3. ప్రతిపాదిత మెరిట్ జాబితా తేది. 10.01.2018 వరకు విడుదల చేయబడును.

ఇతర వివరాల కొరకు మరియు దరఖాస్తు ఫారంనకై http://warangalurban.telangana.gov.in నందు చూసుకొనగలరు.

**ఇట్లు,**
**sd/-**

**కలెక్టర్,**
**ఉమ్మడి వరంగల్ జిల్లా**

# దివ్యాంగుల (వికలాంగుల) ప్రత్యేక ఉద్యోగాల నియామకాలు 2017 దరఖాస్తు

శ్రీయుత జిల్లా కలెక్టర్, ఉమ్మడి వరంగల్ జిల్లా గారికి ______________________ ఉద్యోగం కొరకు దరఖాస్తు

అభ్యర్థి పాస్ పోర్ట్ సైజు ఫోటో, ఫోటో పై అభ్యర్థి సంతకం

01. అభ్యర్థి పూర్తి పేరు :
(విడి అక్షరాలలో ఇంటి పేరుతో సహా)

02. తండ్రి పేరు :

03. పుట్టిన తేది :

04. జన్మస్థలము :

05. శాశ్వత చిరునామా :

06. ప్రస్తుత చిరునామా :

07. కులము : సెల్ నెం.

08. వికలాంగత్వ వివరములు :

I) ఎ) అంధులు – VH ( ) బి) బధిరులు – HH ( ) సి) శారీరక వికలాంగులు – OH ( )

II) అంగవైకల్య శాతం (సదరం సర్టిఫికేట్ ననుసరించి) :

09. మాతృభాష :

10. విద్యార్హతలు :
ఎ ) సాధారణ విద్యార్హత (అకాడమిక్) :
బి ) సాంకేతిక విద్యార్హత :

11. 1 వ తరగతి నుండి ఆ పైన అర్హత గల స్టడీ సర్టిఫికెట్స్ జతపరచవలెను లేని యెడల వారిని నాన్ లోకల్ గా పరిగణించబడును. అంధులు మరియు బధిరులు ప్రత్యేక పాఠశాలలో చదివిన వారు స్టడీ ధృవీకరణ పత్రము మరియు తల్లిదండ్రుల నివాస ధృవీకరణ పత్రము జతపరచవలెను. తల్లిదండ్రుల నివాస ధృవీకరణ పత్రము ఆధారముగా వీరిని లోకల్ గా పరిగణించబడును.

| క్ర .సం. | పాఠశాల పేరు | తరగతి నుండి తరగతి వరకు | సంవత్సరం |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |

12 **డిగ్రీ అర్హత పరీక్ష మార్కుల వివరములు**

| రిజిస్టర్డ్ నెం. | డిగ్రీ మొత్తం మార్కులు | | సాధించిన మార్కుల వివరాలు | | పార్ట్ – బి నందు సాధించిన మార్కులు | పార్ట్ – బి శాతం | టైపు రైటింగ్ / కంప్యూటర్ (టెక్నికల్) అర్హతలు |
|---|---|---|---|---|---|---|---|
| | పార్ట్ – ఎ మార్కులు | పార్ట్ – బి మార్కులు | పార్ట్ – ఎ మార్కులు | పార్ట్ – బి మార్కులు | | | |
| | | | | | | | |

ఏ మెడికల్ అథారిటీ చేత నేను ప్రభుత్వ సర్వీస్ కు అనర్హుడని ఎప్పుడు ప్రకటించలేదు మరియు ఈ దరఖాస్తులో తెలిపిన వివరాలు నాకు తెలిసినంత వరకు వాస్తవమేనని ధృవీకరిస్తున్నాను .

ప్రదేశము:

తేది: దరఖాస్తుదారు సంతకం

గమనిక: సూచించిన విధముగా దరఖాస్తుకు వీటి ప్రకారం 1) మెడికల్ బోర్డు (సదరం) చే జారీచేయబడిన అంగవైకల్య ధృవీకరణ పత్రము, 2) స్టడీ సర్టిఫికెట్స్ (1 వ తరగతి నుండి ఆ పైన), 3) విద్యార్హతలకు సంబంధించిన ఉత్తిర్ణత మార్కుల జాబితా (మెమోలు), 4) టెక్నికల్ సర్టిఫికెట్స్, కులము , నివాస ధృవపత్రములు (గెజిటేడ్ అధికారిచే ధృవీకరించబడినవి) తప్పక జతపరచవలెను. 5) ప్రతి ఉద్యోగమునకు విడి విడిగా దరఖాస్తు చేయవలెను.